www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం...

తెలుగు దిన పత్రిక

తెలంగాణ | శుక్రవారం, 29 జూలై 2022 | ఎడిటర్ : గోనుకొండ వృద్విరాజు | సంపుటి - 07, సంచిక-115 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

# పక్కా బీజేపీ వెళుతాడు నో డౌట్!

**రాజగోపాల్‌రెడ్డి ఆర్థిక వ్యవహారాలే అసలు కారణం - ఈ విషయం బీజేపీ, కాంగ్రెస్‌లకు తెలుసు !**

**కేసీఆర్‌ను బూచిగా చూపి అధికారంలోకి రావాలని ప్రతిపక్షాల కుట్ర**

**హైదరాబాద్, జూలై 28 (సమ సమాజం):** మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పదవికి రాజీనామా అంశం ఆటకెక్కింది. ఎటూ తేల్చుకోలేని స్థితిలో రాజగోపాల్‌రెడ్డి ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే రాజగోపాల్‌రెడ్డి బీజేపీలోకి వెళ్లేందుకు ప్రధాన కారం తన వ్యాపార వ్యవహారాల్లో కొంత ఆందోళనగా ఉండటం వల్ల ఎటూ తేల్చుకోలేని స్థితిలో ఉన్నాడని తన సన్నిహితులు చెప్తుతున్నటువంటి మాట. ఇటీవల రాజ గోపాల్‌రెడ్డిపై చర్యలు తీసుకునేందుకు టీ.పీసిసి రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బట్టి విక్రమార్కలు ఏఐసీసీ పెద్దలతో సమావేశం అయ్యే ముందు మీడియా ముందుకు వచ్చారు. బట్టి మీడియా సమావేశం ముంగించుకుని ముందుకు వెళ్లే సమయంలో ఉత్తమ్ ఆఫ్ రికార్డ్‌లో మాట్లాడిన మాట "తన బాద తనకే ఉంది" అని మాట్లాడిన మాట వాస్తవం. రాజగోపాల్‌రెడ్డికి అత్యంత సన్నిహితులు చెప్పిన మాట ప్రకారం తన వ్యాపారంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడం, అప్పులకు మిత్తీలు కట్టలేని స్థితిలో ఉండటం, అన్ని సమస్యలను గట్టెక్కేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ఇటీవల తన వ్యాపారంలో భారీ టెండర్లు దక్కించుకునే క్రమంలో కేంద్ర హోమ్‌శాఖా మంత్రి అమిత్‌షాతో భేటీ కావడం, ఆ టెండర్లు తమకే దక్కాలని రిక్వేస్ట్ చేశారని, అదే అదునుగా భావించిన అమిత్‌షా తెలంగాణలో బీజేపీ పుంజుకునేలా చేసేందుకు రాజగోపాల్‌రెడ్డితో ఓ కండీషన్ పెట్టినట్లు సమాచారం. బీజేపీలోకి రావాలని, వచ్చే క్రమంలో బీజేపీ పదవికి రాజీనామా చెయ్యాలని తెలిపినట్లు సమాచారం. అమిత్‌షాతో సమావేశం అయ్యిన తరువాత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి డైలామోలో పడ్డారు.



**బీజేపీ నుంచి బరిలో ఉంటే ఓటమి తప్పదు!**

మునుగోడు నియోజకవర్గ అనుచరులు, కార్యకర్తలతో వరుస సమావేశమైన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామాకు సిద్ధమైనట్లు అందరు భావించారు. కాని పస్తుతం కొంత సమయం తీసుకున్నాడు. మునుగోడు బీజేపీ తరఫున పోటీ చేస్తే ఓటమి తప్పదని రాజగోపాల్‌రెడ్డి అంచనా వేశారేమో బహుశా కొంత ఆలోచనలో పడ్డారు.

3 వ

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై అనుచిత వ్యాఖ్యలు

- పార్లమెంటులో అధీర్ రంజన్ వ్యాఖ్యల దుమారం
- ఉభయ సభల్లో బిజెపి మహిళా నేతల ఆగ్రహం
- కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలని మంత్రులు నిర్మల, స్మృతిల డిమాండ్
- సభలో దుమారంతో ఉభయసభలు వాయిదా
- పార్లమెంట్ బయట బిజెపి మహిళా నేతల ఆందోళన




**న్యూఢిల్లీ, జూలై 28 (సమ సమాజం):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంట్ దద్దరిల్లింది. ఉభయసభల్లో బీజేపీ ఆందోళన చేపట్టింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ఉద్దేశించి కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌధరీ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. రాష్ట్రపతిని కించపరిచేలా వ్యాఖ్యానించిందుకు కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలంటూ భాజపా ఎంపీలు పార్లమెంటు లోపలా, బయటా ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు మహిళా ఎంపీలు పాల్గొన్నారు. దేశ రాష్ట్రపతిని కాంగ్రెస్ పార్టీ అవమానపరిచిందని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అన్నారు. తక్షణమే ఆ అనుచిత వ్యాఖ్యల పట్ల క్షమాపణలు చెప్పాలని స్మృతి ఇరానీ డిమాండ్ చేశారు. రాష్ట్రపతిని కాంగ్రెస్ పార్టీ అవమానించిందని, క్షమాపణలు చెప్పాల్సిందేనని కేంద్రమంత్రి స్మృతి ఇరానీ గురువారం లోక్‌సభలో గళం వినిపించారు. రాష్ట్రపతి పదవిలో ఓ తోలుబొమ్మను కూర్చో బెట్టారని, ఆమె రాష్ట్రపతి కాదని, 'రాష్ట్రపత్ని' అంటూ కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ అభ్యంతరకర వ్యాఖ్యలే చేశారు. ఈ కామెంట్లపై అధికార బీజేపీ భగ్గుమంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కాంగ్రెస్ అవమానించింది. కాంగ్రెస్ పార్టీ క్షమాపణలు చెప్పాల్సిందే అని స్మృతి ఇరానీ మండిపడ్డారు. తన వ్యాఖ్యలు తప్పే అని అధిర్ రంజన్ ఒప్పుకున్నా.. వ్యవహారం చల్లారలేదు. 'తన వ్యాఖ్యలు తప్పేనని, ఉరి తీస్తే ఉరి తీయండంటూ' ఆవేశంగా మాట్లాడారు.. ఇప్పటికే అధిర్ రంజన్ క్షమాపణలు చెప్పారని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ వివరణ ఇచ్చినా.. అధికార పక్షం శాంతించలేదు. దేశ అత్యున్నత పదవిలో ఉన్న ఓ వ్యక్తిని అవమానించేందుకు సోనియా

2వ

## కెసిఆర్ వైఫల్యాలపైనే బిజెపి దృష్టి

- ఎదురుదాడితో ముందుకు సాగుతున్న కమలం
- ప్రజా సంగ్రామంతో ప్రజలకు చేరువవుతున్న బండి



**హైదరాబాద్, జూలై 28 (సమ సమాజం):** తెలంగాణలో కమలనాథుల బలం అనూహ్యంగా పెరగడానికి కెసిఆర్ వైఫల్యమే ప్రధాన కారణం. తన ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు మంచివికావని తెలుసుకోలేక పోతున్నారు. చిన్నిచిన్న సమస్యలను కూడా తృణీకరించడం సరికాదు. ఉద్యోగుల బదిలీలు, విఆర్‌ఎలకు పోస్టింగ్‌లు వంటి చిన్న సమస్యలు కూడా పరిష్కరించడం లేదు. వరదలు వస్తే గట్టిగా వారి పక్షాన నిలబడి ఆదుకునే ప్రయత్నాలు

2వ

## సాగర్ ఎడమ కాలువనుంచి నీరు విడుదల

**పూజలు చేసి విడుదల చేసిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి**



**నాగార్జునసాగర్, జూలై 28 (సమ సమాజం):** నాగార్జున సాగర్ ఎడమ కాలువకు మంత్రి జగదీశ్ రెడ్డి సాగునీటిని విడుదల చేశారు. పెద్దవూర మండలం పొట్టిచెల్మ వద్ద ఎమ్మెల్యేలు నోముల భగత్, సైదిరెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డితో కలిసి ఎడమ కాలువకు నీటిని విడుదల చేసిన మంత్రి.. కృష్ణమ్మకు సారె సమర్పించారు. అనంతరం మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. జులై నెలలో నీటిని విడుదల చేయడం గత దశాబ్ద కాలంలో ఇదే మొదటిసారని చెప్పారు. మొత్తం 6.50 లక్షల ఎకరాలకు నీరందించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఎడమ కాలువ పరిధిలోని నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 6.16 లక్షల ఎకరాలలో పంట సాగవుతున్నదని వెల్లడించారు. నల్లగొండ జిల్లాలో 1,45,727 ఎకరాలు, సూర్యాపేట జిల్లా పరిధిలో 1,45,727 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 2,41,000 వేల ఎకరాలు సాగుబడిలో ఉన్నాయని తెలిపారు. ఇక నల్లగొండ జిల్లాకు 18 టీఎంసీలు, సూర్యాపేట జిల్లాకు 18 టీఎంసీలు, ఖమ్మం జిల్లాకు 29 టీఎంసీలు అందుతున్నాయని చెప్పారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ ప్రభుత్వం నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నదని, తద్వారా ఆయకట్టు రైతాంగానికి సకాలంలో నీరు అందుతుందన్నారు. కిందటేడాదితోపోల్చితే సాగర్ జలాశయానికి అదనంగా నీరు వచ్చిచేరుతున్నదని వెల్లడించారు.

# నాగారం అర్బన్ ఫారెస్ట్ ప్రారంభం



మొక్కలు నాటిన మంత్రులు ఇంద్రకరణ్, సబిత

**రంగారెడ్డి, జూలై 28 (సమ సమాజం):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో నాగారం అర్బన్ ఫారెస్ట్ పార్కును మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎనిమిదో విడత హరితహారంలో భాగంగా మంత్రులు, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా నగరాలకు, పట్టణాలకు దగ్గర్లో ఉండే రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో అర్బన్ లంగ్ స్పేస్‌లుగా అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మానసికోల్లాసంతో పాటు ఆహ్లాద కరమైన వాతావరణం అందించేందుకు హైదరాబాద్‌కు నలువైపులా వీటిని ఏర్పాటు

2వ

## కెసిఆర్‌కు ఓటేసిన వాళ్లకే దళితబంధు పథకం

- అలాంటి వారికే పథకం అమలుచేయాలి
- మండల సమావేశంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి వ్యాఖ్యలు



**సిద్దిపేట, జూలై 28 (సమ సమాజం):** జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. టీఆర్ఎస్ కు ఓటు వేసేవాళ్లకే దళిత బంధు ఇస్తామని చెప్పారు. సిద్ధిపేట జిల్లా, కొమురవెల్లిలో మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి.. ఈ వ్యాఖ్యలు చేశారు. దళితబంధు ఎంపికపై అధికారులకు సూచనలు ఇచ్చారు. తెలంగాణ సోయి ఉన్నవాళ్లకే పథకాలు వర్తింప చేయాలన్నారు. కేసీఆర్ , టీఆర్ఎస్‌కు ఓట్లు వేసేవాళ్లకే

2వ

## రాగల మూడ్రోజుల్లోనూ వర్షాలు

**హెచ్చరించిన వాతావరణశాఖ**

**హైదరాబాద్, జూలై 28 (సమ సమాజం):** రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇవాళ ఉత్తర-దక్షిణ ద్రోణి.. ఉత్తర-దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి ఇంటీరియర్ తమిళనాడు మీదుగా కొమరం వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని పేర్కొంది. గురువారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. శుక్రవారం ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. శనివారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని, పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## కాళేశ్వరం పేరుతో కోట్లు దండుకున్నారు

- మైదాన ప్రాంతంలో ప్రాజెక్ట్ ఎవరైనా కడతారా
- కమిషన్ల కక్కుర్తితోనే ప్రజాధనం వృధా
- మండిపడ్డ మాజీ ఇరిగేషన్ మంత్రి పొన్నాల



**హైదరాబాద్, జూలై 28 (సమ సమాజం):** మైదాన ప్రాంతంలో ప్రాజెక్టు కట్టిన చరిత్ర కెసిఆర్‌దే అని మాజీమంత్రి పీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య మండిపడ్డారు. ఎవరైనా మైదాన ప్రాంతంలో ప్రాజెక్టులు కడతారా అని ప్రశ్నించారు. ఇదేనా నీ ఇంజనీరింగ్ అంటూ మండిపడ్డారు. అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్‌ను కొంగముక్కు అంటూ సెటైర్ వేశారు. అనుభవరాహిత్యం, అహంకారం తోడైన వ్యక్తి కేసీఆర్ అని మండిపడ్డారు. ప్రాజెక్టులు కల్వకుంట్ల కుటుంబానికి కమిషన్ల పండించిందని విమర్శించారు. కాళేశ్వరం నీళ్లతో ప్రయోజనం ఉందా నిరుపిస్తారా అని కేసీఆర్‌కు పొన్నాల ఛాలెంజ్ విసిరారు. చరిత్రలో నిరుపయోగమైన ప్రాజెక్టు కట్టిన చరిత్ర కేసీఆర్ దే అంటూ యెద్దేవా చేశారు. ఇతర రాష్ట్రాల ప్రయోజనం కోసం లోపాయికారీ ఒప్పందతోనే కేసీఆర్ ప్రాజెక్టులు కట్టారన్నారు. మల్లన్నసాగర్‌లో 50 టీఎంసీలు నింపే దమ్ము కేసీఆర్‌కు ఉందా అని ప్రశ్నించారు. డిజైన్ లోపం

2వ

## బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థి మృతి


**మంత్రి సబిత ఇంటి ముట్టడికి ఎన్ఎస్‌యూఐ యత్నం**



**హైదరాబాద్, జూలై 28 (సమ సమాజం):** విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇంటిని ముట్టడించేందుకు ఎన్ఎస్‌యూఐ నేతలు యత్నించారు. ఈనెల 15న బాసర ట్రిపుల్ ఐటీ లో ఫుడ్ పాయిజన్ అయిన విషయం తెలిసిందే. సుమారు ఆరువందల మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. కాగా... ఫుడ్ పాయిజన్ వల్ల పీయూసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి సంజయ్ కిరణ్ తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థి మరణించినా ప్రభుత్వం కానీ, సంబంధిత శాఖ మంత్రి పట్టించుకోవడంలేదని ఎన్ఎస్‌యూఐ ఆందోళన చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం మంత్రి సబిత ఇంటిని ముట్టడించేందుకు నేతలు యత్నించగా... పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ముట్టడికి వచ్చిన విద్యార్థులు, నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## సబర్ డెయిరీకి మోడీ శంకుస్థాపన

**పాల ఉత్పత్తి మరింత పెరుగుతుందన్న ప్రధాని**



**గాంధీనగర్, జూలై 28 (సమ సమాజం):** గుజరాత్ పర్యటనలో ఉన్న మోడీ అక్కడ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సబర్కాంత జిల్లోలోని గదోడ చౌకిలో సబర్ డెయిరీకి సంబంధించి ఇప్పటికే పూర్తయిన ప్రాజెక్టులను ప్రారంభించిన మోడీ... మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ... ఈ ప్రాజెక్టు వల్ల రైతులకు ఎంతో మేలు జరగనుందని తెలిపారు. వందలో కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రారంభం కానున్న ఈ ప్రాజెక్ట్ వల్ల పాల ఉత్పత్తులు మరింత పెరిగి... గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదం చేయనుందని చెప్పారు. అంతు కాకుండా చాలా మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు మోడీ తెలిపారు. ÷రిత్తం 10 వేల మందితో ఏర్పాటు చేసిన ఫార్మర్ ప్రొడ్యూసర్ అసోసియేషన్... ఇప్పుడు 100 శాతం ఫలితాలను రాబడుతోందని స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో మోడ్రన్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా పనులు వేగంగా జరగడంతో పాటు అధిక ప్రయోజనాలు కలగునున్నట్లు మోడీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ సీఎం భూపేంద్ర భాయి పటేల్, రాష్ట్ర మంత్రులు జగదీశ్ భాయి విశ్వ కర్మ, గజేంద్ర సింగ్ పార్మార్, కుబేర్ భాయి దిండోర్, ఎంపీలు సీఆర్ పాటిల్, దీప్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతించిన మూసీ నది

**జంటజలాశయాలకు తగ్గినవరద**

**ఊపిరి పీల్చుకున్న మూసీ పరివాహక ప్రజలు**



**హైదరాబాద్, జూలై 28 (సమ సమాజం):** హైదరాబాద్‌లో జంట జలాశయాలకు వరద ఉద్ధృతి తగ్గుముఖం పట్టడంతో పాటు, మూసీ ఉధృతి కూడా తగ్గింది. ఒక్కరోజంతా హైరాన పెట్టిన మూసీ తగ్గుముకం పట్టడంతో పరివాహక ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఉస్మాన్ సాగర్‌లోకి 3వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా, హిమాయత్ సాగర్ కు 400 క్యూసెక్కుల నీరు వస్తోంది. ఉస్మాన్ సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 1790 అడుగులు కాగా..... 1787 అడుగులకు చేరింది. దీంతో అధికారులు పది గేట్ల ద్వారా మూసీలోకి 6వేల 90 క్యుసెక్కుల నీటిని వదులుతున్నారు. మరోవైపు హిమాయత్ సాగర్ కి ఇన్ ఫ్లో భారీగా తగ్గుతున్నట్టు అధికారులు ప్రకటించారు. హిమాయత్ సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 1763 అడుగులు కాగా... ఇప్పటికే 1760 అడుగులకు చేరింది. దీంతో హిమాయత్ సాగర్ ఒకగేట్ ద్వారా

2వ

## సంపాదకీయం

# చట్టసభల్లో సొంత ఎజెండా పనికిరాదు !

భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడు తున్నాయి. వ్యక్తిస్వామ్యం,నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట, అసెంబ్లీల్లో ప్రజల సమస్యలపై చర్చ జరగడం లేదు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశా లను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. ప్రజాస్వామ్యం, భారతదేశం గురించి గొప్పలు చెప్పడం తప్ప ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గగడిపేస్తున్నారు. గత శీతాకాల సమావేశాలు ఇలాగాఏ ముగిసాయి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 18న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్దమని అధికార పక్షం చెబుతున్నా..విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, అగ్నిపథ్, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశపెడుతున్న వాయిదా తీర్మానాలను సభా పతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభ వ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అన్నారు. కొత్త రాష్ట్రపతి, కొత్త ఉపరాష్ట్రపతి రాబోతున్నారని, ఆజదీకా అమృత్ మహోత్సవాలు జరుపుకుంటు న్నామని భారీ డైలాగులు చెప్పారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి నేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై పదిరోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. సభలో ఈ రోజు అయినా సమస్యలపై చర్చచేస్తారన్న భావన కలగడం లేదు. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించలి. అధికారం శాశ్వతం అనుకుంటే పొరపాటు. ఇకపోతే వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టి కరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఎన్టీఆర్ లాంటి వారు కూడా ప్రజాగ్రహంలో కొట్టుకు పోయారు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ద తీసుకుం టోంది. తాను పుట్టి పెరిగిన పార్టీలను అణగ దొక్కడంలో కెసిఆర్ ఎలాంటి వెనకడుగు వేయలేదని రాష్ట్ర రాజకీయాలను చూస్తే అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్, టిడిపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించాయి. ఆయన దెబ్బకు టిడిపి ఉనికిలేకుండా పోయింది. అలాగే కాంగ్రెస్ ఇప్పుడు అదే దారిలో ఉంది. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులు తున్నాయి. ఇక తెలంగాణలో కూడా తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు బీజేపీ రూపంలో ప్రతిపక్షాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండకపోవచ్చు. పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏ తప్పు చేశారో తెలంగాణలో కూడా కేసీఆర్ అదే తప్పు చేస్తున్నారు. బీజేపీ ఇంతలా బలం పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనిం చాలి. ఈ కారణంగా కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం కావాలనుకున్న వారికి బీజేపీనే కనిపి స్తున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చిం చడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటా ప్రజలు ఓ కంట కనిపెడుతుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేం దుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# మాధవరెడ్డి కారుకు మల్లారెడ్డి స్టిక్కర్

దాంతో సంబంధం లేదన్న మంత్రి మల్లారెడ్డి

ఎప్పుడో వాడి పడేశానని చెప్పిన మంత్రి





### క్యాసినో వ్యవహారంలో ముగిసిన ఇడి విచారణ

**విచారణకు రావాలంటూ చీకోటి, మాధవరెడ్డిలకు నోటీసులు**

హైదరాబాద్, జూలై28(సమ సమాజం): క్యాసినో వ్యవహారంలో కీలక సూత్రధారి చికోటి ప్రవీణ్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ సోదాలు ముగిశాయి. విచారణకు రావాల్సిందిగా ఈడీ అధికారులు వారికి నోటీసులు ఇచ్చారు. ప్రముఖులు, సెలబ్రిటీలతో ప్రవీణ్‌కు సంబంధాలున్నట్లు ఈడీ అధికారులు గుర్తించారు. 10 మంది సినీ తారలను నేపాల్‌కు రప్పించినట్లు.. అంతకుముందు వారితో చికోటి ప్రవీణ్ ప్రమోషన్ వీడియోలు చేయించినట్లు తెలుస్తోంది.నేపాల్ క్యాసినోకు 10 మంది టాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు హాజరైనట్లు ఈడీ గుర్తించింది. క్యాసినోకు రావాలంటూ పలువురు హీరోయిన్లు చేసిన ప్రమోషన్ వీడియోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్‌గా మారాయి. ప్రమోషన్లకు సంబంధించి క్యాసినో నిర్వాహకుల నుంచి సినీ తారలకు అందిన చెల్లింపులు.. ఇతర ఆర్థిక లావాదేవీలపై ఈడీ ఆరా తీస్తున్నట్లు సమాచారం.మరోవైపు ఐఎస్ సదన్‌లోని ప్రవీణ్ ఇల్లు, కడ్తాల్‌లోని ఫాంహౌస్‌లో ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ప్రవీణ్ ల్యాప్‌టాప్, మొబైల్ స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల జరిగిన ఆయన పుట్టినరోజు వేడుకలకు పలువురు రాజకీయ నేతలు, సినీ తారలు హాజరైనట్లు గుర్తించారు. సోషల్ మీడియా ద్వారా క్యాసినో వీడియోలను ప్రవీణ్ ప్రచారం చేసినట్లు తేల్చారు. జనవరిలో గుడివాడ గ్యాంబ్లింగ్‌లోనూ ఆయన హస్తం ఉన్నట్లు గుర్తించారు. నేపాల్, ఇండోనేసియా, థాయ్‌లాండ్ క్యాసినోలకు పలువురిని తీసుకెళ్లినట్లు ఈడీ అధికారుల విచారణలో తేలింది.

**హైదరాబాద్, జూలై 28 (సమ సమాజం):** క్యాసినో వ్యవహారంలో ఈడీ నిర్వహించిన సోదాల్లో మాధవరెడ్డి కారుకు మంత్రి స్టిక్కర్ కనిపించింది. గురువారం తెల్లవారు జాము వరకు ఇడి దాడులు కొనసాగాయి. ఈ క్రమంలో స్టిక్కర్ లభించడంపై మంత్రి మల్లారెడ్డి స్పందించారు. మాధవరెడ్డితో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. బోడుప్పల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మాధవ రెడ్డి కారుకు ఉన్న స్టిక్కర్ తనదేనన్న మల్లారెడ్డి.. అది 2022 మార్చి నాటిదని చెప్పారు. మూడు నెలల క్రితమే దాన్ని తీసి బయటపడేశామని, దాన్ని ఎవరో పెట్టుకుంటే తనకేం సంబంధమని అన్నారు. ఇదిలా ఉంటే క్యాసినో కేసులో దర్యాప్తులో భాగంగా చికోటి ప్రవీణ్, మాధవరెడ్డి నివాసాల్లో ఈడీ సోదాలు చేసింది. దర్యాప్తులో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులు వారిద్దరితో టచ్ లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల్లో భాగంగా ఈడీ అధికారులు మాధవరెడ్డి వాడుతున్న కారుకు ఎమ్మెల్యే స్టిక్కర్ ఉన్నట్లు గుర్తించారు. అది మంత్రి మల్లారెడ్డికి సంబంధించినదిగా గుర్తించారు. దీంతో మాధవరెడ్డికి మంత్రి మల్లారెడ్డితో సంబంధం ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా మంత్రి ఈ అంశంపై క్లారిటీ ఇచ్చారు.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్మపై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజి తరువాయి) గాంధీ తన సభ్యులకు అనుమతి ఇచ్చినట్లు అయ్యిందని స్మృతి ఇరానీ మండిపడ్డారు. ఈ క్రమంలో ఒకానొక టైంలో బీజేపీ సభ్యులంతా లేచి.. స్మృతి ఇరానీకి మద్దతుగా గళం వినిపించారు. ఈ గందరగోళం నడుమే లోక్‌సభ 12 గం. దాకా వాయిదా పడింది. పార్లమెంట్ ఆవరణలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన తోటి ఎంపీలతో కలిసి ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. అధిర్ రంజన్‌వి సెక్సీయెస్ట్ కామెంట్లు అని, ఇది గిరిజన బిడ్డకు జరిగిన అవమానం అంటూ ఆమె పేర్కొన్నారు. అయితే ఇప్పటికే అధీర్.. క్షమాపణలు చెప్పారని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలిపారు. గురువారం.. అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యుల పోటాపోటీ నినాదాలతో ఉభయసభలు హోరెత్తాయి. దీంతో వాయిదా పడ్డాయి. మన దేశ తొలి గిరిజన రాష్ట్రపతిని కించపరిచినందుకుగాను పార్లమెంటులో, వీధుల్లో కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ డిమాండ్ చేశారు. ఇటీవల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఇది అత్యున్నత రాజ్యాంగ పదవి గౌరవాన్ని కించపరిచేలా ఉందని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ సభ్యులు రాజ్యాంగ పదవుల్లో ఉన్న మహిళలను కించపరుస్తూనే ఉన్నారని స్మృతి ఇరానీ అన్నారు. కాంగ్రెస్ గిరిజన వ్యతిరేకి, దళిత,మహిళా వ్యతిరేకి అని దేశానికి తెలుసునని ఆరోపణలు చేశారు. ద్రౌపదిముర్ము రాష్ట్రపతి పదవికి నామినేట్ అయినప్పటి నుండి ఆమెను కాంగ్రెస్ దురుద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని ఏదో ఒక విమర్శ చేస్తూనే ఉందన్నారు. దీంతో లోక్‌సభలో స్మృతి మాట్లాడుతూ దేశంలో గిరిజనులకు,దళితులకు కాంగ్రెస్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల కొత్తగా నియమితులైన భారత రాష్ట్రపతి ముర్ముపై ఎంపీ అధీర్ రంజన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. రాష్ట్రపతి ముర్మును కాంగ్రెస్ లోక్ సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి రాష్ట్రపత్ని అన్నందుకు గానూ దేశంలోని పలు చోట్ల ఇప్పటికే నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కూడా బీజేపీ ఎంపీలతో కూడా ఆందోళనకు దిగారు. పార్లమెంటు ఎదుట అధీర్ రంజన్ చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసనలో పాల్గొన్నారు. కాంగ్రెస్ క్షమాపణ చెప్పాల్సిందే అంటూ నేతలు డిమాండ్ చేశారు. రాజ్యసభలో నిర్మలా సీతారామన్ ఘాటుగా స్పందించారు. దీనిపై వెంటనే క్షమాపణలు చెప్పాల న్నారు. కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆందోళనలు సృష్టిస్తున్నాయి. అందుకు గానూ కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలన్న బీజేపీ డిమాండ్ నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ స్పందించారు. ఈ విషయంపై ఇప్పటికే ఎంపీ అధీర్ రంజన్ క్షమాపణలు చెప్పారని తెలిపారు.




# కాళేశ్వరం పేరుతో కోట్లు దండుకున్నారు

(మొదటి పేజి తరువాయి)
బయటపడుతుందనే ప్రాజెక్టుల దగ్గరికి ఎవర్నీ పోనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల దగ్గర తామేమైనా బాంబులు పెడుతామా అంటూ నిలదీశారు. ఎవర్నీ అడిగి కేసీఆర్ ప్రాజెక్టులు కడుతున్నారన్నారు. తెలంగాణలో నీళ్ళ కోసం పోరాటం చేసిన చరిత్ర కాంగ్రెస్‌దని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రాజెక్టులకు, టీఆర్ఎస్ ప్రాజెక్టులకు తేడా ఎంత ఉందో చూడాలని పొన్నల లక్ష్మయ్య పేర్కొన్నారు. తన ప్రాణం ప్రాణహితలోనే ఉందని అన్నారు. తుమ్మడిహట్టి వద్ద డిజైన్ చేస్తే దానినిమార్చి ఇష్టం వచ్చినట్లుగా కాళేశ్వరం కట్టారని అన్నారు.

# నాగారం అర్బన్ ఫారెస్ట్ ప్రారంభం

(మొదటి పేజి తరువాయి)
చేస్తున్నామని తెలిపారు. అవుటర్ రింగ్ రోడ్డుకు 7 కిలోమీటర్ల దూరంలో మహేశ్వరం మండలం పెద్దపులి నాగారంలో 556. 69 హెక్టార్ల విస్తీర్ణంలో రూ. 8.17 కోట్ల వ్యయంతో నాగారం అర్బన్ ఫారెస్ట్ పార్క్‌ను అభివృద్ధి చేశామన్నారు. ఎంట్రీ ఎ÷-లాజా, విజిటర్స్ పాత్వే, సఫారి ట్రాక్, గజేబో, వాచ్ టవర్, గ్యాప్ ఎ÷-లాంటేషన్, అటవీ ప్రాంతం అంతా రక్షణ గోడ (చైన్ లింక్ ఫెన్సింగ్, సీ త్రూ వాల్), బోర్ వెల్, పైప్ లైన్, ఇతర సౌకర్యాలను కల్పించామని తెలిపారు.



# కెసిఆర్‌కు ఓటేసిన వాళ్లకే దళితబంధు పథకం

(మొదటి పేజి తరువాయి) దళితబంధు ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి వ్యాఖ్యలపై విపక్ష నేతలు మండిపడుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఓటు వేసే వారికే దళితబంధు పథకం అమలు చేస్తామని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అన్నారు. రాంసాగర్ గ్రామ సర్పంచ్ రవీందర్ తమ గ్రామంలో దళితబంధు పథకం అమలు కావడం లేదని.. ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలోనే తెరాసకు, సీఎం కేసీఆర్‌కు ఓటు వేసే వారికే ఈ పథకం అమలు చేస్తామని.. ఇందులో ఎలాంటి దాపరికం లేదని యాదగిరిరెడ్డి బదులిచ్చారు. అలాంటి వారు ఉంటే ఒకరిద్దరి పేర్లు పంపించమని సర్పంచ్‌కు సూచించారు. ఎమ్మెల్యే చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. రాంసాగర్ నుంచి దళితబంధుకు ఒకటో రెండో ఉంటే పెడదాం. అర్హులెవరైనా ఉంటే.. తెలంగాణ సోయిన్నోళ్లు.. అర్థమైంది కదా.. దాపరికం లేదు. ఎందుకుండాలి.. నీళ్లిస్తుండ్రు కదా.. అంతకుముందు నీళ్లు లేవు కదా.. కరెంటు లేకుండే కదా, ఎదిగిన ఆడబిడ్డల పెళ్లిళ్లకు సర్కారు పైసలిస్తుంది కదా, గర్భిణులకు రూపాయి ఖర్చు లేకుండా ప్రసూతి చేస్తున్నం కదా, ఉల్టా పైసలు కూడా ఇస్తున్నం కదా.. ఇవన్నీ నష్టమా, లాభమా తెలంగాణకు.. అట్లా కాబట్టి ఆ సోయున్నోళ్లుంటే పెట్టియ్యి, ఆ సోయి లేకుంటే పెట్టకు, కేసీఆర్‌కే ఓట్లు వేస్తం, తెలంగాణనే గెలిపిస్తమన్నోళ్లుంటే పెట్టు, ఓపెన్ సీక్రెట్ ఇది.. దాపరికం లేదని అంటూ ముత్తిరెడ్డి వ్యాఖ్యానించారు.

# శాంతించిన మూసీ నది

(మొదటి పేజి తరువాయి) మూసీలోకి 330 క్యూసెక్కుల నీటిని వదలు తున్నట్టు పేర్కొన్నారు. బుధవారం జంట జలాశయాలకు వరద ఉధృతి పెరగడం వల్ల మూసీ ఉగ్రరూపం దాల్చింది. భారీ వరదలతో మూసీ చుట్టుపక్కల బస్తీలు, కాలనీల ప్రజలు బిక్కు బిక్కుమంటు గడిపారు. స్థానికులను జీహెచ్ఎంసీ, పోలీసులు ఎక్కడికక్కడ అప్రమత్తం చేశారు. చాదర్‌ఘాట్, మూసా రంబాగ్ వంతెన లు, హిమాయత్ నగర్, మంచిరేవుల కాలినడక వంతెనలపై నుంచి వరద పొంగడంతో కొన్ని గంటల పాటు రాక పోకలను నిలిపి వేసి, ప్రవాహం తగ్గాక పునరుద్ధ రించారు. హైదరాబాద్‌లో ఉప్పొంగుతున్న మూసీ నదితో పరివాహక ప్రాంత ప్రజల భయం గుప్పిట్లో మగ్గుతున్నారు. జంట జలాశయాలకు భారీ వరదలతో పొంగిపొర్లుతున్న మూసీ.... వంతెనలను, పరివాహక ప్రాంతంలోని కాలనీలను ముంచెత్తుతోంది. భారీ వర్షాలకు చెరువులు ఇప్పటికే నిండుకుండల్లా మారటంతో దిగువనున్న బస్తీలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపు తున్నాయి. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ పరిధి, వికారాబాద్, అనంతగిరి కొండల్లో భారీవర్షం కురవడంతో జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌ల్లోకి వరద పోటెత్తింది. ఈ రెండింటిలోకి బుధవారం సాయంత్రానికి 15 వేల క్యూసెక్కుల వరద రాగా.. వచ్చిన దాన్ని వచ్చినట్లు అధికారులు దిగువకు విడిచి పెట్టారు. ఉస్మాన్‌సాగర్‌లోకి రికార్డు స్థాయిలో వరద చేరింది. దాదాపు దశాబ్దం తర్వాత 15 గేట్లలో 13 గేట్లను ఆరడుగుల మేర ఎత్తడం గమనార్హం. 2020 అక్టోబరు నాటి వరదల్లో హిమాయత్‌సాగర్‌లోకే భారీగా వరద చేరడంతో మూసీలోకి విడిచిపెట్టారు. ప్రస్తుతం హిమాయత్‌సాగర్‌లో 17 గేట్లకు.. 8 గేట్లను 3 అడుగుల మేర ఎత్తి జలాలను కిందికి విడిచిపెట్టారు. వరద పరిస్థితిని అంచనా వేసేందుకు జలమండలి ఎండీ దానకిషోర్, వివిధ శాఖల అధికారులు జంటజలాశయాలను పరిశీలించారు. బుధవారం రాత్రికి వరద తగ్గుముఖం పట్టింది. మరోవైపు భారీ వరదలతో మూసీ చుట్టుపక్కల బస్తీలు, కాలనీల ప్రజలు బిక్కుబిక్కుమన్నారు. స్థానికులను జీహెచ్ఎంసీ, పోలీసులు ఎక్కడికక్కడ అప్రమత్తం చేశారు. చాదర్‌ఘాట్, మూసారంబాగ్ వంతెనలు, హిమాయత్ నగర్, మంచిరేవుల కాలినడక వంతెనలపై నుంచి వరద పొంగడంతో కొన్ని గంటలపాటు రాకపోకలను నిలిపివేసి, ప్రవాహం తగ్గాక పునరుద్ధరించారు.



# పూర్తి కావచ్చిన కమాండ్ కంట్రోల్ సెంటర్

శాంతిభద్రతల పరిరక్షణలో కీలకం కానున్న టెక్నాలజీ

4న ప్రారంభించనున్న సిఎం కెసిఆర్

**హైదరాబాద్,జూలై 28 (సమ సమాజం):** శాంతిభద్రలకు కీలకంగా మారనున్న కమాండ్ కంట్రోల్ సెంటర్ సిద్ధమయ్యింది.ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా దీనినినిర్మించింది. దీంతో నగర సిగలో మరో కలికితురాయిగా నిలవను న్న కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభానికి సిద్ధమైంది. ఆగస్టు 4న సీఎం కేసీఆర్ సీసీసీని ప్రారంభిం చనున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఐకానిక్ బిల్డింగ్‌గా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను తీర్చిదిద్దారు. దీంతో రాష్ట్రం మొత్తాన్ని కంట్రోల్ చేస్తారు. ఎక్కడ ఏం జరిగినా చిటికెలో తెలిసిపోతుంది. ఓ రకంగా చెప్పాలంటే రాష్ట్రానికి మూడో కన్నుగా భావించవచ్చు. ఏడేళ్లుగా నిర్మాణంలో ఉన్న ఈ బిల్డింగ్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ఈ మధ్యనే సీసీసీని పరిశీలించిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆర్ అండ్ బీ, జీహెచ్ఎంసీ, ట్రాన్స్ కో, ఎల్ అండ్ టీతో పాటు నిర్మాణ పనుల్లో భాగస్వామ్యులైన డిపార్ట్‌మెంట్ల అధికారులతో సమావేశమై పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు వేగంగా పూర్తయ్యేలా చూసే బాధ్యతను కొందరు అధికారులకు అప్పజెప్పారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ బిల్డింగ్ ను 1,12,077 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. ఇది అందుబాటులోకి వస్తే రాష్ట్రంలోని ప్రతి అంగుళం 360 డిగ్రీల కోణంలో పోలీస్ రాడార్ పరిధిలోకి వస్తుంది. దీంతో రాష్ట్రంలో ఏ మూలన ఏం జరిగినా కూడా క్షణాల్లో కనిపెట్టొచ్చు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఏ, బీ, సీ, డీ అని నాలుగు టవర్లున్నాయి. కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సాధారణ ప్రజలు కూడా సందర్శించేందుకు వీలుంది. 19 అంతస్తులున్న ఈ భవనంలో సందర్శకులు 14, 15 అంతస్తుల వరకు వెళ్లేందుకు అనుమతిస్తారు. అక్కడి నుంచి నగరాన్ని వీక్షించొచ్చు. అయితే ఇందుకోసం ఛార్జీ వసూలు చేయనున్నారు. దీంతో పాటు ఆరో అంతస్తులోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి వెళ్లి బయట నుంచే పోలీసులు చేస్తున్న ఆపరేషన్‌ను చూసే అవకాశం కల్పించనున్నారు.



# కాళేశ్వర వద్ద గోదావరి ప్రవాహం

**జయశంకర్ భూపాలపల్లి, జూలై 28 (సమ సమాజం):** కాళేశ్వరం వద్ద గోదావరి వరద ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతోంది. ప్రధాన పుష్కరఘాట్ వద్ద 11.040 మీటర్ల ఎత్తులో ప్రవహం కొనసాగుతోంది. అధికారులు లక్ష్మీ(మేడిగడ్డ) బ్యారేజీలోని మొత్తం 85 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇన్ ఎలో, ఔట్ ఎలో 7,31,240 క్యూసెక్కులుగా ఉంది. సరస్వతి(అన్నారం) బ్యారేజీలోని మొత్తం 66 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 1,93,613 క్యూసెక్కులుగా నమోదు అయ్యింది. బ్యారేజీ పూర్తి సామర్థ్యం 10.87 టీఎంసీలకు గాను ప్రస్తుత నీటి మట్టం 0.44 టీఎంసీలకు చేరింది.



# వరదలతో పారిశుధ్య పనులకు పెద్దపీట వేయాలి

## సీజనల్ వ్యాధుల నివారణకు ఇదే మార్గం

## పారిశుధ్య నిర్వహణా లోపం లేకుండా చూడాలి

**ఏలూరు, జూలై 28 (సమ సమాజం):** ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాలం వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. కరోనా కారణంగా ఇప్పుడా భయం తగ్గింది. అయితే కరోనా వల్ల ఓ మంచి మాత్రం జరిగింది. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలకు అలవాటు పడుతున్నారు. ఇది కొనసాగితే విషజ్వరాలు లేదా, అంటువ్యాధులు ప్రబలవని వైద్యనిపుణులు అంటున్నారు. అయితే కరోనాపరిస్తితి కారణంగా ఇప్పుడు ప్రజలకు గుణపాఠం వచ్చిందనే చెప్పాలి. అయితే ఇది ఎంతకాలం అన్నది కూడా చూడాలి. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం ఏలూరులో ప్రజల నిర్లక్ష్యం కారణంగా నగరం కంపు కొడుతోంది. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ఏలూరులో వింతవ్యాధి ఇటీవల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇటీవలి వరదల వల్ల ఉభయ గోదావరిజిల్లాల్లో అంటువ్యాధుల ప్రమాదం ఏర్పడింది. బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుధ్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. పారిశుద్యానికి ప్రథమ బాధ్యత తమదే అని గుర్తించాలి.

# నూతన విద్యావిధానం పేరుతో స్కూళ్ల మూసివేత తగదు

## సమాంతరంగా ఇంగ్లీష్, తెలుగు మీడియాలను కొనసాగించాలి

## విజయవాడకు చేరుకున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీల బస్సుయాత్ర

**విజయవాడ, జూలై 28 (సమ సమాజం):** నూతన విద్యా విధానం పేరుతో ప్రాథమిక పాఠశాలల నుండి మూడు, నాలుగు, ఐదు తరగతులను వేరు చేసే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెనక్కి తీసుకోవాలని బడికోసం బస్సు యాత్రలో పిడిఎఫ్ ఎంఎల్‌సిలు హెచ్చరించారు. పాఠశాల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు చేపట్టిన బడి కోసం బస్సుయాత్ర గురువారం విజయవాడకు చేరుకుంది. ఎమ్మెల్సీలు ఒక పాఠశాలకు చేరుకోగానే అక్కడి చిన్నారులు బడి ఇక్కడే ఉండాలని కోరారన్నారు. పాఠశాల విద్యా కమిటీలు, పంచాయతీల తీర్మానాలు లేకుండా ప్రభుత్వం పాఠశాలల విలీనానికి సిద్ధమైందని ఎమ్మెల్సీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ యాత్ర పలాస నుంచి పెనుగొండ వరకు జరుగుతుందని తెలిపారు. ప్రతి స్కూల్‌కు వెళ్లి అక్కడి సమస్యలు తెలుసుకుంటున్నా మన్నారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి చదువుకున్న స్కూల్‌కు వెళ్లామని, తాము ఎక్కడికి వెళ్లినాప్రభుత్వం నిర్ణయం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని బాలసుబ్రహ్మణ్యం అన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా పాఠశాలల విలీనం వద్దని కోరుతున్నారని చెప్పారు. ఒక్కసారి ప్రభుత్వం బయటకొచ్చి చూస్తే ఎంతమంది పాఠశాలల విలీనాన్ని వ్యతిరేకిస్తున్నారో అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే హక్కు తమకు ఉందని, జీతం తీసుకునే ఉపధ్యాయులకు కూడా ఉందని బాలసుబ్రహ్మణ్యం అన్నారు. 3, 4, 5 తరగతులు విలీన ప్రక్రియ ఆపాలని, పాఠశాల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాలో చేపట్టిన బస్సు యాత్ర మైలవరం నెంబర్ 4 స్కూల్ వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా పిడిఫ్ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పాఠశాల 3,4,5, విలీన ప్రక్రియ నిలుపుదలచేయాలని పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియాలు సమాంతరంగా నడపాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేసే విధంగా విలీన ప్రక్రియ ప్రవేశపెట్టిందన్నారు. మినిమం టైమ్ స్కేల్ పొందే ఉద్యోగుల ద్వారా బోధన కొనసాగిస్తూ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించకుండా ఉన్న ఉపాధ్యాయులపై పనిబారం మోపుతుందని, బోధన సమయంలో రకరకాల యాప్‌ల కోసం కేటాయించి పని ఒత్తిడి పెంచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విలీన ప్రక్రియ ప్రజలకు ఆమోదియోగంగా లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రత్యక్షంగా విలీనం అవుతున్న పాఠశాల వద్దకు వెళ్లిన క్రమంలో అనేక వాస్తవాలు వెలుగు చూపుతున్నాయని తెలిపారు. సీనియర్ మంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణ తప్పు ప్రచారం చేస్తున్నారని వాస్తవాలు ఏమిటో కిందకి వెళ్లి పరిశీలించాలని సూచించారు. విలీన ప్రక్రియ తక్షణమే నిలిపివేయాలని జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మైలవరం గ్రామంలో నంబర్ 4 ప్రాథమిక పాఠశాల బార్సు హై స్కూల్లో విలీలన్నీ విద్యార్థుల తల్లిదండ్రులు వ్యతిరేకించాలని ప్రభుత్వం తక్షణమే విలీన ప్రక్రియ ఆపాలని ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వై.వెంకటేశ్వర్లు, షేక్ షాబ్జి, వై.శ్రీనివాసులురెడ్డి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.మనోహర్, సుందర్‌రావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కే.ప్రసన్నకుమార్, రాష్ట్ర కార్యదర్శి ఏ.అశోక్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు జి.రామన్న ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు జిల్లా కార్యదర్శి సి.హెచ్ వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పి.సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రుణదాతల వేధింపులకు యువతి బలి

## అవమానకరంగా వేధించడంతో ఆత్మహత్య

**విజయవాడ, జూలై 28 (సమ సమాజం):** నందిగామలోని రైతుపేటలో దారుణం చోటు చేసుకుంది. ఇంటర్ పూర్తి చేసి ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించిన జాస్తి హరిత వర్షిణి (17)ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. రునదాతల వేధింపులతో పాటు, ఇష్టం వచ్చినట్లుగా మానసికంగా హింసించడంతో ఆమె ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వేధింపులకు తాళలేక ఆమె తనువు చాలించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... హరిత వర్షిణి తండ్రి బ్యాంక్‌లో తీసుకున్న అప్పు... సమయానికి చెల్లించలేదని బ్యాంకు అధికారులు ఇంటికి వచ్చి అవమానకరంగా మాట్లాడటంతో మనస్థాపం చెందిందని తెలిపారు. మన పరువు పోయిందని వర్షిణి తన దగ్గర ఎంతో బాధ పడిందని, ఇంట్లో తాము ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని మృతిరాలి తల్లి బోరున విలపించారు. ఉన్నత చదవులు చదువుకోలేక ఆర్థిక సమస్యలు చుట్టుముట్టడంతో వర్షిణి ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.

# ముగిసిన ఆషాడ మాసం

## చివిరి అమావస్యను చుక్కల అమావాస్యగా పరిగణింపు

**తిరుమల, జూలై 28 (సమ సమాజం):** నేడు చుక్కల అమావాస్య. ఆషాఢమాసంలోని చివరి రోజైన అమావాస్యను చుక్కల అమావాస్య అంటారు, దీని గురించి ఆధునిక కాల యువతకు అంతగా తెలిసి ఉండదు. ఈ రోజున పితృదేవతలను స్మరించుకున్నా, గౌరీవ్రతం చేసినా, దీపపూజ నిర్వహించినా గొప్ప ఫలితం దక్కుతుందని శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. అమావాస్య రోజు సూర్యుడు, చంద్రుడు ఆకాశంలో ఒకే చోట సమీపంగా చేరినప్పుడు అమావాస్య ఏర్పడుతుంది. తర్వాత సూర్యుని నుండి చంద్రుడు ప్రతిదినం తూర్పువైపు కదులుతాడు. ఈ చంద్రగతి ఆధారంగా చంద్రామానం ఏర్పడుతుంది. సూర్యుని నుండి చంద్రుడు 12 డిగ్రీలు నడిస్తే ఒక తిథి అవుతుంది. ఇలాగ ఒక అమావాస్య నుండి ఇంకో అమావాస్య వరకు 29 రోజుల 44. నిమిషాల 2.87 సెకండ్ల కాలం జరుగునని వేద జ్యోతిషం తెలుపుతుంది. ఈ అమావాస్యకు పితృ దేవతలు అదిపతులుగా ఉంటారు. పంచాంగ ప్రకారం జనవరిలో వచ్చే మకర సంక్రాంతికి ఎంత ప్రాముఖ్యత ఉందో, జులై మాసంలో వచ్చే కర్కాటక సంక్రాంతికి కూడా అంతే ప్రాధాన్యత ఉంది. మకర సంక్రాంతి సమయంలో ఉత్తరాయణం మొదలైతే, కర్కటక సంక్రాంతికి దక్షిణాయణం మొదలవుతుంది. దక్షిణాయణ కాలంలో పితృ దేవతలు మనకు సమీపంలోనే ఉంటారని చెబుతారు. అందుకనే దక్షిణాయణంలో వచ్చే తొలి అమావాస్య రోజున వారికి ఆహ్వానం పలుకుతూ తర్పణాలను విడిస్తే మంచిదని సూచిస్తారు. అదే చుక్కల అమావాస్య. ఇక ఆషాఢమాసంలో చేసే జపతపాలకు, దానధర్మాలకు విశేషమైన ఫలితం లభిస్తుందని కూడా పెద్దల మాట. కాబట్టి ఈ రోజున పెద్దలని తల్చుకుంటూ పితృకర్మలు నిర్వహించి వారి పేరున పేదలకు దాన ధర్మాలు చేసినా పెద్దల ఆత్మశాంతిస్తుంది.

### పక్కా బీజేపీ వెళుతాడు నో డౌట్ !

(మొదటి పేజీ తరువాయి..) కేసీఆర్‌ను బూచీగా చూపించి అధికారంలోకి రావాలని ప్రతిపక్షాల కుట్రగా అర్థమౌతుంది. ఎందుకంటే రాజగోపాల్‌రెడ్డి బీజేపీలోకి వెళ్ళడానికి ప్రధాన కారణం తన ఆర్థిక సమస్యలు. ఈ పరిస్థితులను అర్థం చేసుకోనే కాంగ్రెస్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయం బీజేపీకి కూడా తెలుసు.

# కేంద్రంతో పోలిస్తే ఎపి ఆర్థిక పరిస్థితే మెరుగు

## కేంద్రం తన అప్పులను విస్మరించి మాట్లాడుతోంది

## ఆర్థిక పరిస్థితిపై చంద్రబాబు దుష్ప్రచారం

## మండిపడ్డ ఎంపి విజయసాయి రెడ్డి

**న్యూఢిల్లీ, జూలై 28 (సమ సమాజం):** కేంద్రంతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక పరిస్థితే మెరుగ్గానే ఉందని, వైఎస్ జగన్ లాంటి సమర్థ నాయకత్వం చేతిలో ప్రభుత్వం పని చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. రాష్ట్రాల అప్పుల గురించి మాట్లాడుతున్న కేంద్రం తమ అప్పుల గురించి మాట్లాడడంలేదన్నారు. ఏపీ ఆర్థిక స్థితిపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, అసలు రాష్ట్రాల విషయంలో కేంద్రంతీరు సరిగా లేదని ఆయన మండిపడ్డారు. ఈమేరకు గురువారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో ఆర్థిక పరిస్థితి మెరుగ్గానే ఉంది. చంద్రబాబు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ, రాష్ట్రం సీఎం జగన్ లాంటి సమర్థ నాయకుడి చేతిలో ఉంది. ఒకరకంగా కేంద్రం కంటే ఏపీ పరిస్థితినే ఆర్థికంగా మెరుగ్గా ఉంది. 2021-22 సంవత్సరంలో కేంద్రం జీడీపీ 57 శాతంగా ఉంది. ఏపీ జీడీపీ ఐదో స్థానంలో ఉంది. ఎగుమతుల్లోనూ ఏపీ ఎంతో అభివృద్ధి సాధించింది. కానీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే పన్నుల ఆదాయం తగ్గింది. కేంద్రానికి పన్నుల ఆదాయం పెరిగినా రాష్ట్రాలకు మాత్రం సరైన వాటా ఇవ్వడం లేదు. 41 శాతం పన్నుల వాటా కేంద్రం ఇస్తున్న దాంట్లో ఎలాంటి వాస్తవం లేదు. సెస్, సర్‌ఛార్జీలు కేంద్రం ఏటా పెంచుతోంది. కానీ, ఆ ఆదాయం మాత్రం కేంద్రం ఇవ్వడం లేదు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సైతం ఆత్మపరిశీలన చేసుకోవాలి. రాష్ట్రాల అప్పుల గురించి మాట్లాడుతున్న కేంద్రం.. తన అప్పుల సంగతిపై ఏం చెబుతుందని ఎంపీ విజయసాయిరెడ్డి నిలదీశారు. 2014-19లో కేంద్రం అప్పులు 60 శాతం పెరిగితే , చంద్రబాబు హాయంలో రాష్ట్రంలో 117 శాతం అప్పులు పెరిగాయి. కేంద్రం 2019 నుంచి ఇప్పటి వరకు 50 శాతం అప్పులు చేస్తే, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో కేవలం 43 శాతం అప్పులు మాత్రమే పెరిగాయి. నాటి చంద్ర బాబు ప్రభుత్వం అయిదుగురు కోసం పని చేస్తే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అయిదు కోట్ల మంది ప్రజల అభివృద్ధికి పని చేస్తుంది అని ఎంపీ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. జాతీయ రహదారుల విషయంలో ఏ రాష్ట్రానికి రాని నిధులు ఏపీకి వచ్చాయి. రైతు భరోసా కేంద్రాలు, వాలంటరీ వ్యవస్త ను అధ్యయనం చేసేందుకు ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు వస్తున్నాయి. ఉపాధి హామీ పథకం కింద నిధులు తీసుకు రావడంలో ఎంపీలందరం సమిష్టిగా పని చేస్తున్నాం. జల్ జీవన్ మిషన్ వాటర్ గ్రిడ్ పథకం కింద రాష్ట్రంలో సురక్షిత జలాలు ఇస్తున్నాం. అయినా టీడీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ లోక్‌సభ పక్ష నేత మిథున్ రెడ్డి పేర్కొన్నారు.

# నేటినుంచి శ్రావణమాసం ఆరంభం

## వ్రతాలు, నోములకు పెద్దపీట

**తిరుమల, జూలై 28 (సమ సమాజం):** తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. శ్రావణ మాసం వర్షఋతువులో వస్తుంది.. కనుక విరివిగా వర్షాలు కురుస్తాయి. ఈ నెల హిందువుల లోగిళ్ళు ఆలయాలను తలపిస్తాయి. విష్ణువు, లక్ష్మీదేవులకు అత్యంత ఇష్టమైన మాసం శ్రావణ మాసం.. ఈ నెలలో మహిళలు వ్రతాలు, నోములు, పూజలను ఆచరిస్తారు. ఈ నెలలలో ఆచరించే పూజల వలన విశేష ఫలితాలు లభిస్తాయని పెద్దల చెబుతారు. పౌర్ణమి రోజున చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు.. కనుక ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. శ్రీ మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రవణ నక్షత్రం.. ఈ నక్షత్రం పేరుతొ ఏర్పడిన శ్రావణమాసం అని.. ఈ మాసంలో చేసే పూజలు అత్యంత ఫలప్రదమని పురాణాల కథనం. లక్ష్మీ ప్రదమైన మాసం.. శ్రావణ మాసం ఈ ఏడాది జూలై 29 వ తేదీ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. శ్రావణ మాసం వచ్చిందంటే చాలు మహిళలు ఆనందిస్తారు. తొలిరోజే శుక్రవారంతో ప్రారంభం కావడం విశేషం. ఇకపోతే శ్రావణం ప్రధానంగా వ్రతాలు, నోములకు ప్రసిద్ది. మంగళవారం మంగళగౌరి వ్రతం.. ఈ మాసంలో మంగళవారం రోజున మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు. పార్వతి దేవికి మరొక పేరు గౌరీ దేవిని పూజిస్తారు. ముఖ్యంగా కొత్తగా పెళ్ళయిన వధువులు.. తప్పనిసరిగా ఈ వ్రతాన్ని చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలు నిండు ముత్తయిదువులుగా జీవిస్తారని ప్రతీతి. ఈ మాసంలో శ్రీ వరలక్ష్మి దేవిని పూజిస్తూ.. ప్రతి శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. ముఖ్యంగా పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు వరలక్ష్మీవ్రతాన్ని ఆచరిస్తారు. ఈ రోజున వరలక్ష్మి దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానమని నమ్మకం. అంతేకాదు ఈరోజున లక్ష్మీదేవిని పూజిస్తే అష్టయిశ్వర్యాలైన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. లక్ష్మీదేవి అనుగ్రహంతో కుటుంబం సుఖ సంతోషాలతో నెలకొంటుందని విశ్వాసం. దీపావళి తర్వాత జరుపుకొనే నాగులచవితి లాగ.. కొన్ని ప్రాంతాల్లో నాగుల పంచమిని జరుపుకుంటారు. ఈ రోజున నాగులకు పూజలను నిర్వహిస్తారు. పుట్ట వద్దకు వెళ్ళి పాలు పోసి, నాగ దేవతను పూజిస్తారు. ఉపవాసం ఉంటారు. శ్రావణశుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి లేదా లలిత ఏకాదశి అంటారు. సంతానం లేనివారు వ్రతాన్ని ఆచరించడం శుభఫలితాను ఇస్తుంది. అంతేకాదు ఈరోజున గొడుగు దానమిస్తే విశేష ఫలితాన్ని పొందవచ్చని పురాణాలు పేర్కొన్నాయి. శ్రావణ రాఖీపూర్ణిమ లేదా జంధ్యాల పౌర్ణమి రోజు తన సోదరిని మేలు కోరుతూ సోదరి.. సోదరుని చేతికి రాఖీ కట్టే పండుగే ఈ రాఖీ పూర్ణిమ. అన్నదమ్ములకు రాఖీ కట్టి, నుదుట బొట్టు పెట్టి అనంతరం మిఠాయిలను తినిపిస్తారు. సోదరుడు సోదరిని ఆశీర్వదించి కానుకలివ్వడం ఆనవాయితీ. దీనినే జంధ్యాల పౌర్ణమి అని కూడా అంటారు. యజ్ఞోపవీతాన్ని విసర్జించి కొత్తది ధరించడం ఆచారం. అందుకనే ఈ పౌర్ణమిని జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. శ్రావణ పున్నమి రోజున శ్రీమహావిష్ణువు వేదాలను రక్షించడం కోసం హయగ్రీవ రూపం ధరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి. అందుకనే ఈరోజున కొన్ని ప్రాంతాల వారు హయగ్రీవ జయంతిగా జరుపుకుంటారు. అయన అనుగ్రహం కోసం పూజలు నిర్వహించి.. శనగలు, ఉలవలతో గుగ్గిళ్ళు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు.



తుంగభద్రానది తీరంలో మంత్రాలయంలో కొలువైన శ్రీ గురు రాఘవేంద్రస్వామి జయంతి వేడుకలను శ్రావణ కృష్ణ విదియరోజున ఘనంగా నిర్వహిస్తారు. క్రీ.శ.1671లో విరోధికృత్ నామ సంవత్సర శ్రావణ బహుళ విదియనాడు రాఘవేంద్రస్వామి సజీవంగా సమాధిలో ప్రవేశించారని గ్రంథాల్లో పేర్కొన్నారు. దుష్టశిక్షణ.. శిష్టరక్షణ కోసం శ్రీ మహావిష్ణువు ఎత్తిన ఎనిమిదో అవతారమే శ్రీకృష్ణ అవతారం. శ్రీకృష్ణ పరమాత్మ జన్మించిన రోజు శ్రీకృష్ణాష్టమి. ఈరోజుని కృష్ణజన్మాష్టమిగా దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. ఈరోజు ఉట్టికొట్టడం ఆచారం. ఈ మాసంలో బహుళ పక్షంలో వచ్చే ఏకాదశిని కామిక ఏకాదశి అని అంటారు. ఈరోజున నవనీతాన్ని (వెన్న) దానం చేయడం వలన ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని నమ్మకం.శ్రావణ మాసములో కృష్ణపక్ష అమావాస్యని పొలాల అమావాస్యగా పిలుస్తారు. సంతానం కోసం ఈరోజున మహిళలు ప్రత్యేక పూజను నిర్వహిస్తారు. ఈరోజున అమ్మవారిని పూజిస్తే.. పిల్లలు కలుగుతారని నమ్మకం.

# కెసిఆర్ వైఫల్యాలపైనే బిజెపి దృష్టి


(మొదటి పేజి తరువాయి) సాగడం లేదు. అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. మోదీ,అమిత్‌షా నేతృత్వంలోని బీజేపీ గతంలో అద్వానీ,వాజ్‌పేయిల ఆధ్వర్యంలో ఉన్న బిజెపికి భిన్నం. తెలంగాణ బిజెపిలో ఇప్పుడు నాయకత్వం కూడా బలంగా ఉంది. ముఖ్యంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ దూకుడు పెంచి టీఆర్ఎస్‌ను తమ ఉచ్చులోకి లాగారు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో టీఆర్ఎస్ నాయకత్వం విఫలమైంది. అలాగే టిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడుపుతున్నారు. ప్రగతిభవన్ ఛాయలకు ఎవరు రాకుండా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలకు కూడా పర్మిషన్ ఉండాల్సిందే. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉందన్న ఆరోపణలు పెరిగాయి. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్ చిన్నపాటి విమర్శను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను కేసీఆర్‌కు తెలియజేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ ప్రయోజనాల కంటే తనకు ఏదీ ముఖ్యం కాదని చెప్పుకునే కేసీఆర్ మొత్తంగా తన కుటుంబ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించి పనిచేస్తున్నారని ప్రజలు బలంగా నమ్ముతున్నారు. యధారాజా తథా ప్రజా అన్నట్లు కేసీఆర్ నియంతృత్వానికి అలవాటు పడిన మంత్రులు, శాసన సభ్యులు, ఇతర నాయకులు తమ ఇలాకాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించడం మొదలెట్టారు. మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు మహిపాల్ రెడ్డి, ముత్తిరెడ్డిల భూ కబ్జాలు ఇందుకు ఉదాహరణలుగా చూడాలి. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల మనసెరిగి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. అందుకు ఒడిషా సిఎం నవీన్ పట్నాయక్ ఉదాహరణగా చూడాలి. ఇటీవల తమిళనాడులో కూడా స్టాలిన్ ఇదే కోవలో ప్రజలకు చేరువ అవుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో బిజెపి దూకుడు ప్రదర్శిస్తోంది. పాదయాత్ర ద్వారా బండిసంజయ్ ముందుకు వెళుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కూ, భారతీయ జనతా పార్టీకీ మధ్య నడుస్తున్న వ్యూహప్రతివ్యూహాలు ఆసక్తికరంగా మారాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై యుద్ధం ప్రకటించి, ఆయనను వ్యక్తిగతంగా దుర్భాషలాడు తున్న కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలన్న పట్టుదలతో బీజేపీ అగ్ర




నాయకత్వం ఉంది. వచ్చే ఏడాది జరిగే ఎన్నికలలో విజయం సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టి సారిస్తే..ఆయనను ఎదుర్కొనేందుకు బిజెపి ప్రతివ్యూహాలు పన్నుతోంది. గత ఎన్నికల్లో చంద్రబాబు బూచిని చూపించి సునాయాసంగా విజయాన్ని అందుకున్న కేసీఆర్, ఈ పర్యాయం ప్రధాని మోదీ బూచిని చూపించాలని ప్లాన్ వేస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు తెలంగాణలో టిఆర్ఎస్ వర్సెస్ బిజెపి అన్న చందంగా రాజకీయాలు మారాయి.

# వరుసగా రెండోరోజూ పెరిగిన కరోనా కేసులు

**న్యూఢిల్లీ, జూలై 28 (సమ సమాజం):** దేశంలో వరుసగా రెండో రోజూ కరోనా కరోనా పాజిటివ్ కేసులు పెరిగాయి. బుధవారం 18 వేల కేసులు నమోదవగా, తాజాగా ఆ సంఖ్య 20,557కు చేరింది. దీంతో మొత్తం కేసులు 4,39,59,321కి చేరింది. ఇందులో 4,32,86,787 మంది బాధితులు వైరస్ నుంచి కోలుకున్నారు. ఇప్పటివరకు 5,26,211 మంది మరణించారు. మరో 1,46,323 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం 8 గంటల వరకు కొత్తగా 44 మంది మరణించగా, 19,216 మంది బాధితులు వైరస్ నుంచి బయటపడ్డారని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. మొత్తం కేసుల్లో 0.33 శాతం కేసులు యాక్టివ్‌గా ఉన్నాయని, రికవరీ రేటు 98.47 శాతం, మరణాలు 1.20 శాతంగా ఉన్నాయని పేర్కొన్నది. ఇప్పటివరకు 203.21 కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని తెలిపింది. కాగా, కరోనా కేసులు పెరుగుతుండటంతో రోజువారీ పాజిటివిటీ రేటు 5.18 శాతానికి పెరిగిందని ప్రకటించింది.







# చలన చిత్రం



# వచ్చేయేడాది విడుదల కానున్న ప్రభాస్ ఆదిపురుష్

## ఓవర్సీస్ రైట్స్‌కు భారీ డిమాండ్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న క్రేజీ పౌరాణిక చిత్రం 'ఆదిపురుష్' భారతీయ ఇతిహాస కావ్యమైన రామాయణాన్ని శ్రీరాముని కోణంలో విభిన్న రీతిలో వెండితెరపై భారీ ఎత్తున ఆవిష్కరించబోతున్నాడు బాలీవుడ్ దర్శకుడు ఓంరౌత్. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లోనూ, ప్రపంచ వ్యా?ప్తంగానూ వచ్చే ఏడాది జనవరి 12న థియేటర్స్‌లో విడుదల కాబోతోంది. 3డి వెర్షన్ లో, ప్రేక్షకులకు అద్భుతమైన థియేట్రికల్ ఎక్స్పీరియన్స్‌నూ కలిగించబోతున్నారు. ఎప్పుడో టాకీ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం సిజీ వర్క్ జరుపుకుంటోంది. శ్రీరాముడిగా ప్రభాస్, సీతాదేవిగా కృతి సనన్, లక్ష్మణుడిగా సన్నీ సింగ్, హనుమంతుడిగా దేవ్‌దత్త నాగే, రావణుడిగా సైఫ్ ఆలీఖాన్ నటిస్తున్నారు. ఇక ఈ సినిమాకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.తాజా సమాచారం ప్రకారం 'ఆదిపురుష్' చిత్రాన్ని ఓవర్సీస్ థియేట్రికల్ రైట్స్ కోసం మేకర్స్ ఏకంగా రూ. 35 కోట్లను డిమాండ్ చేస్తున్నారట. ఈ సినిమాకి సంబంధించి ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటివరకూ బైటికి రాలేదు. కనీసం హీరో, హీరోయిన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ కూడా రాలేదు. అయినప్పటికీ ఈ సినిమాకి ఆ స్థాయిలో ఓవర్సీస్ రైట్స్ పలకడం విశేషమని చెప్పాలి. అయితే ప్రభాస్ హీరో కాబట్టి.. డిస్ట్రిబ్యూటర్స్ బేరసారాలు సాగించకుండానే ఆ రేట్‌కు రైట్స్ కొనడానికి అంగీకారం తెలిపారట. ఓవర్సీస్ లోని ఓ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ 'ఆదిపురుష్' థియేట్రికల్ రైట్స్‌ను కైవసం చేసుకున్నట్లు సమాచారం అందుతోంది. ప్రముఖ జపనీస్ ఫిల్మ్ మేకర్ యూగో సాకో (జబీణనీ ÷ాజీనీ) యానిమేషన్ వెర్షన్ 'ది ప్రిన్స్ ఆఫ్ లైట్' (÷ఠ౹ ఖసతినిఇ౹ క్లౌ ఒతిణరబి) ఆధారంగా 'ఆదిపురుష్' చిత్రాన్ని ఓంరౌత్ తెరకెక్కిస్తున్నట్టు వినికిడి. 2000 లో ఒకసారి ఆయన సినిమాల స్క్రీనింగ్‌కు వెళ్ళినప్పుడు ఓంరౌత్ ఆ సినిమాను చూశాడట. ఆ సినిమా ప్రేరణతో దాదాపు ఇరవై ఏళ్ళ తర్వాత ఓంరౌత్ 'ఆదిపురుష్' ను తెరకెక్కించడం గమనార్హం. మరి 'ఆదిపురుష్' చిత్రం ప్రభాస్ కు ఏ స్థాయిలో పేరు తెచ్చిపెడుతుందో చూడాలి.

# సౌత్‌లోనూ సందడి చేస్తున్న హుమా ఖురేషి

హుమా ఖురేషీ.. ఒకప్పుడు బాలీవుడ్ వారికి మాత్రమే తెలిసిన ఈ పేరు.. 'కాలా' సినిమాతో సౌత్ వారికీ తెలిసింది. ఓటీటీల హవా పెరిగాక ఆమె చాలామంది తెలుగు ప్రేక్షకులకీ ఫేవరేట్ అయిపోయింది. ఈ నిలువెత్తు అందం ఇవాళే పుట్టింది. న్యూఢిల్లీలోని ఓ ముస్లిం కుటుంబంలో పుట్టింది హుమా. తండ్రి బిజినెస్‌మేన్. పది రెస్టారెంట్లు నడిపేవారు. తల్లి, ముగ్గురు బ్రదర్స్. ఇదీ హుమా ఫ్యామిలీ. హిస్టరీలో బ్యాచ్‌లర్ డిగ్రీ పూర్తి చేశాక నాటకాల వైపు అట్రాక్ట్ అయ్యింది హుమా. పలు డ్రామాస్‌లో నటించింది. డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్స్ తో కలిసి పని చేసింది. 2008లో ముంబై షిఫ్ట్ అయింది. 'జంక్షన్' అనే సినిమా కోసం ఆడిషన్‌కి వెళ్లింది. కానీ ఆ సినిమా పట్టాలెక్కిందే లేదు. అయితే ఒ యాడ్‌లో నటించే అవకాశం వచ్చింది. పైగా ఆ కంపెనీ ఆమెతో రెండేళ్ల కాంట్రాక్ట్ కూడా కుదుర్చుకుంది. ఆ తర్వాత పలు యాడ్స్ లో నటించే చాన్స్ సంపాదించింది హుమా. ఇక అమిర్‌ఖాన్‌తో చేసిన ఒక యాడ్ ఆమె కెరీర్‌ని మలుపు తిప్పింది. దాంతో ఆమె బిజీ మోడల్ అయిపోయింది. సినిమాల్లో ఎంట్రీ ఇవ్వడానికి కాస్త ఎక్కువ టైమే పట్టింది హుమాకి. నిజానికి ఆమెకి మొదట చాన్స్ వచ్చింది సౌత్‌లోనే. అజిత్ హీరోగా నటించిన తమిళ మూవీ 'బిల్లా 2' ఆడిషన్స్ కు వెళ్లింది హుమా. ఏడొందల మందిని పక్కకి నెట్టి హీరోయిన్‌గా సెలెక్టయ్యింది. కానీ ఆ సినిమా లేటవ్వడంతో మోడలింగ్ కమిట్‌మెంట్స్ కు ఇబ్బంది అవుతుందని పక్కకు తప్పుకుందామె. చివరికి 2012లో అనురాగ్ కశ్యప్ తీసిన 'గ్యాంగ్స్ ఆఫ్ వసేపూర్' మూవీతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాలో చేసిన పాత్రకి మంచి పేరు రావడంతో వరుస అవకాశాలు లభించాయి. అదే యేడు 'గ్యాంగ్స్ ఆఫ్ వసేపూర్ 2'తో పాటు మరో రెండు సినిమాల్లోనూ నటించింది. ఆ తర్వాతి యేడు మూడు సినిమాలు చేసింది. ఇక తర్వాత వెనుదిరిగి చూసుకోలేదు. అయితే సౌత్‌లో యాక్ట్ చేయడానికి మాత్రం నాలుగేళ్లు పట్టింది హుమాకి. 'వైట్' అనే మలయాళ సినిమాలో యాక్ట్ చేసింది. ఆ తర్వాత 'కాలా'లో రజినీకాంత్ లవర్‌గా కనిపించింది. ఈ మధ్యనే వచ్చిన 'వలీమై'లోనూ కీలక పాత్ర చేసింది.

# ఆదిత్య 369' తరువాత అంతటి సినిమా బింబిసార చిత్రంపై కళ్యాణ్ రామ్



బింబిసార సినిమా చేయడానికి ధైరాన్నిచ్చింది తారక్ చెప్పిన మాటలే'.. అన్నారు నందమూరి కల్యాణ్ రామ్ . ఆయన హీరోగా నటించిన ఈ తాజా చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తాజా ఇంటర్వ్యూలో కల్యాణ్ రామ్ మాట్లాడుతూ..' చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ల వరకూ ప్రతి ఒక్కరూ ఫాంటసీ సినిమాలను ఇష్టపడతారు. తెరపై చూస్తూ బాగా ఎంజాయ్ చేస్తారు. 'ఆదిత్య 369' తరువాత మళ్ళీ ఇప్పటివరకూ ఎవరూ ఇలాంటి పాయింటును టచ్ చేయలేదు.బింబిసార సినిమాలో నేను రాజుగా చేయాలనేసరికి చాలా ఆలోచించాను. ఈ జనరేషన్ కి 'రాజు' అంటే అందరికీ ప్రభాస్ గుర్తొస్తారు. ఇలాంటి పాత్రను నేను చేయటం రిస్క్ అవుతుందా? అని అనుకున్నాను. రాజుగా నా లుక్, కాస్ట్యూమ్స్ ఎలా ఉండాలనే విషయంలో 2 నెలల కసరత్తు చేశాము. ఇక రాజుగా నా లుక్ ను నేను ముందుగా చూపించింది కూడా తారక్ కే. 'బాగున్నా వన్నయ్యా.. సెట్టయ్యావు.. సూపర్బ్' అన్నాడు. తారక్ అలా అనడంతో నాకు ఎంతో నమ్మకం కలిగింది' అని చెప్పుకొచ్చారు. కాగా, ఆగష్టు 5న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. అందరూ కొత్త దర్శకుడిని నమ్మి ఇంతపెద్ద ప్రాజెక్టు ఎలా చేతిలో పెట్టావని అడుగుతున్నారు. మరి 'అతనొక్కడే' సినిమా సురేందర్ రెడ్డికి మొదటి సినిమానే కదా'..అన్నారు.అంతేకాదు, 'అనిల్ రావిపూడి కి పటాస్' గుహన్ కి '118' చిత్రాలు కూడా కొత్తే కదా. అయినా ఎలాంటి ఫలితం వచ్చిందో అందరికీ తెలిసిందే. అందుకే, కొత్తవాడైనా విశిష్ట వశిష్ఠ 'బింబిసార' కథ చెప్పినప్పుడు అందులోని పాయింట్ నాకు బాగా నచ్చింది. ఇది ఖచ్చితంగా తెరపై వర్కౌట్ అవుతుందనే నమ్మకం కలిగింది. మూవీలో క్యాథరీన్ థ్రెసా సంయుక్తా మీనన్, వరీన హుస్సేన్ హీరోయిన్స్‌గా నటించారు.

# సుదీప్‌కు విషెస్ చెప్పిన రాజమౌళి



దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి డైరెక్షన్ లో తెరకెక్కిన ఈగ మూవీ ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే. అందులోని కిచ్చా సుదీప్ క్యారెక్టర్ ను ప్రేక్షకులు ఇప్పటికీ మర్చిపోరు. ఆ తర్వాత బాహుబలిలోనూ ఓ పాత్రలో మెరిశాడు సుధీప్. ఇక అప్పట్నుంచీ రాజమౌళికీ, సుదీప్ కి మంచి సంబంధం ఏర్పడింది. అయితే తాజాగా సుదీప్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన విక్రాంత్ రోణ ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో టాలీవుడ్ డైరెక్టర్ రాజమౌళి, సుదీప్ కు, ఆ మూవీ టీంకు శుభాభినందనలు తెలియజేశాడు. సుదీప్ ఎప్పుడూ ప్రయోగాలు చేయడానికి, సవాళ్లను స్వీకరించడానికి ముందుంటాడన్న ఆయన.. 'విక్రాంత్ రోణ'లో అతని నటనను చూసేందుకు ఆసక్తిగా ఉన్నానని తెలిపారు. విజువల్స్ చాలా గ్రాండ్ గా ఉన్నాయని, రేపు రిలీజ్ కానున్న ఈ చిత్ర హీరో సుదీప్ కు, చిత్ర టీంకు రాజమౌళి శుభాకాంక్షలు తెలిపారు. ఇకపోతే భారీ బ్జడెట్ లో తెరకెక్కిన ఈ చిత్రాన్ని జాక్ మంజునాథ్, షాలిని మంజునాథ్ లు నిర్మించగా.. రేపు (జులై29న) ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# అనన్యా.. నాకు లైన్ వేయకు ప్లీజ్..!

### కరన్ విత్ కాఫీతో విజయ్ సరదా ముచ్చట్లు



రౌడీ హీరో విజయ్ దేవరకొండ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంలో యూత్‌లో అతడికి విపరీతమైన ఫ్యాన్స్ ఫాలోయింగ్ ఉంది. లైగర్ మూవీతో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న విజయ్ అక్కడ సైతం మంచి ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నాడు. కేవలం అభిమానుల మనసులనే కాదు బాలీవుడ్ యంగ్ హీరోయిన్ల మనసుని కూడా దోచేస్తున్నాడు ఈ 'రౌడీ'. ఇటీవల కరణ్ జోహార్ 'కాఫీ విత్ కరణ్'లో సారా అలి ఖాన్, జాన్వీ కపూర్‌లు విజయ్‌పై మనసు పారేసుకున్నట్లు స్వయంగా చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా కాఫీ విత్ కరణ్ షోలో విజయ్, తన 'లైగర్' బ్యూటీ అనన్య పాండేతో కలిసి సందడి చేశాడు. త్వరలోనే ఇందుకు సంబంధించిన ఫుల్ ఎపీసోడ్ హాట్‌స్టార్‌లో ప్రసారం కానుంది. ఈ నేపథ్యంలో ఈ ఎపిసోడ్‌కు సంబంధించిన ఆసక్తికర సన్నివేశాలకు సంబంధించిన వీడియోలను షేర్ చేస్తూ ఎపిసోడ్‌లోపై హైప్ క్రియేట్ చేస్తుంది హాట్‌స్టార్. తాజాగా అనన్యతో నాకు సైట్ కొట్టకు అంటూ విజయ్ క్యూట్‌గా రిక్వెస్ట్ చేసిన వీడియోను డిస్నీప్లస్ హాట్‌స్టార్ ట్విటర్‌లో షేర్ చేసింది. అందులో అనన్యతో సరదాగా తెలుగులో మాట్లాడుతూ కనిపిచాడు విజయ్. 'అనన్య నువ్వు చాలా ముద్దు పిల్లవి కానీ ఉరికే ఇట్ల నా మీద లైన్ వేయకు! వద్దు' అంటూ అనన్యను తెలుగులో రిక్వెస్ట్ చేస్తాడు. దీనికి ఆమె 'వావ్.. చాలా బాగుంది. మళ్లీ ఒకసారి చెప్పువా' అంటూ కోరింది. దీంతో వీరిద్దరి మధ్యలో కరణ్ వచ్చి.. 'అతను నువ్వు క్యూట్ అని చెబుతున్నాడు. కానీ తనని ఫ్లర్ట్ చేయడం ఆపమంటున్నాడు' అని చెప్పుకొచ్చాడు. దీంతో అనన్య బుంగ మూతి పెట్టుతుంది. ఈ వీడియో నెటిజన్లు బాగా ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.




# పెంపుడు జంతువులపై లీగ్ ఆఫ్ సూపర్ పెట్స్

ప్రముఖ హాలీవుడ్ సంస్థ వార్నర్ బ్రదర్స్ నుంచి డీసీ లీగ్ ఆఫ్ సూపర్ పెట్స్ విడుదలకు సిద్ధమైంది. ప్రముఖ రచయిత,కన్‌స్టలెంట్ జారెడ్ స్టెర్న్ తొలిసారి దర్శకత్వం వహించిన సినిమా ఇది. ఈ సినిమాలో ప్రధాన క్యారెక్టర్ కృప్తో ది సూపర్ డాగ్‌కి మాటలు అందించినది కూడా ఈ చిత్ర ప్రొడ్యుసర్ ద్వేన్ జాన్సన్ అవటం విశేషం. ద్వేన్ జాన్సన్ ఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. సూపర్ హీరోల పెంపుడు జంతువుల గురించి సినిమాలో ఇంతకు ముందెన్నడూ సినీ చరిత్రలో చూడలేదన్నారు. అసలు సూపర్ మ్యాన్, బ్యాట్ మ్యాన్, వండర్ ఉమెన్ లాంటి సూపర్ హీరోలకి ఎలాంటి పెట్స్ ఉంటాయనే ఆలోచన వినగానే నేను ఏ సంకోచం లేకుండా గట్టి నమ్మకంతో ఈ సినిమాను తెరకెక్కించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఈ చిత్రం ఆగస్టు 5వ తేదీన ఇంగ్లిష్, హిందీ, తమిళ్, తెలుగు భాషల్లో విడుదల చేయనున్నట్లు తెలిపారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in